**1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ**

ఈదురు గాలి ఆ చెవిలోంచీ ఈ చెవిలోకి కొడుతోంది. చెట్ల ఆకులు గాలికి వణవణ వణుకుతు న్నాయి. ఆకాశం చిన్న మబ్బుపట్టి వున్నది. చంద్రుడుకి చలివేసే మబ్బు దుప్పటి కప్పుకు నిద్దరపోతున్నాడులా వుంది. ఎక్కడా దర్శనం లేదు.

ఊరికి ఒకవేపున. దట్టంగా పరిచిన దరిద్రంలా పూరిపాకలు కుప్పలుగా వున్నాయి. కుళ్ళు కాలువలు, చెత్తాచెదారంతో పాకల పతనా వస్థ మరింత బహిర్గతం అవుతోంది. ఈదురుగాలి అటు వూళ్లో మేడ ల్లోని ఆసాములిన్నీ, ఇటు పాకల్లోని జనాన్నీ ఒక్కలాగే జోకొడ్తోంది.

చీకటి వచ్చిగా వ్యాపించిన పాకలమధ్య నించి. మట్టినేలమీద మెత్తటి నిశ్శబ్దపు అడుగులతో ఒక వ్యక్తి నడుస్తున్నాడు. నాలుగు పక్కలిన్నీ జాగ్రత్తగా పరికిస్తున్నాడు. దూరంగా కుక్క అరుపు వినిపిస్తే వులిక్కి పడుతూ. ఆగి ఆగి వెళ్తున్నతను ఒక పాక దగ్గరాగిపోయాడు. ఆ పాకకి వున్న ఒక్క కిటికీ రెండు తలుపుల్లో ఒకటి వేసి వుంది లోపలికి. ఒకటి కొంచెం వారగా వుంది ఆ కంతలోంచి లోపలికి చూశాడు.

లోపల చిన్న చిమ్నీ దీపం ఓ మూల కూచుని. దాని గుడ్డి వెలుతురుని ఆ గది అంతటికీ దాని శాయశక్తులా పంచుతోంది. గది మధ్యన ఒక నులక మంచం మీద. బొంతల్లో రెండేళ్ళ పిల్లవాడు నిద్ర పోతు న్నాడు. మంచం దిగువున తాటాకు చాప మీద. బొంత పప్పుకుని. దుప్పట్లో రెండు శాల్తీలు ఒకటయి వున్నాయి. ఆ గదిలో వాళ్ళు ముగ్గురే కనిపిస్తున్నారు.

పాక యివతల నిలబడి. కిటికీ రెక్క సందులోంచి లోపలికి చూస్తున్న వ్యక్తి. తలుపు దగ్గరికి వెళ్ళి. తలుపు తెరిచే ప్రయత్నం చేశాడు లోపలినించి పెట్టిన గడియ వూడింది నింపాదిగా తలుపు తోసి. అడుగులో అడుగేస్తూ లోపలికి వెళ్ళాడు. క్షణం వూపిరి బిగపట్టాడు.

చాప మీద ఆమె కదిలింది. చేతులు చాపి. ఒళ్ళు విరుచుకున్నప్పుడు. నగ్న స్తనద్వయం బరువుగా కదలింది. ఆమె కళ్ళు తెరవకుండానే మళ్ళా దుప్పట్లో అతడివి కరుచుకుపోయింది.

ఎక్కడో ఓ కుక్క అరుపు. అవతల కీచురాళ్ళ మోత ఈదురు గాలి రొదరొద. ఆ వ్యక్తి మంచంమీదకి ఒంగాడు ఒడుపుగా పిల్లవాణ్ణి తీసుకున్నాడు. అడుగులో అడు గేస్తూ అవతలికి వెళ్ళి చీకట్లో కలిసి పోయాడు.

కీచురాళ్ళమోత పెరుగుతూనే వున్నాయి.

ఈదురు గాలి రోదిస్తోనే వుంది.
ఆకాశం మరింత మబ్బుని కప్పుకుంది.

* * *

తెల్లవారింది.

మబ్బు విడివడి. ఎండ వచ్చి. వూరంత టిని పలకరించింది. పాకల దగ్గరికి వెళ్ళింది. పరామర్శ చేసింది. సానుభూతిగా చూసింది.

గోలగోలగా వుందక్కడ. ప్రతీపాక దగ్గరా ఇద్దరు ముగ్గురు చేరి. ఆ కబురు చెప్పుకుని ఆశ్చర్యపోతున్నారు. "ఎంత పనయిందీ!! ఎంత ఘోరం!!" అంటు న్నారు.

"ఇయ్యాల ఆళ్ళకయింది! రేపు మనకవ దని ఏవిటి?"

"ఓలమ్మో! ఎత్తుకెల్లడానికి.... మాయ దారి సచ్చినోల్లకి పసిబిడ్డే దొరికేడా?"

ఒకామె "ఆ చలపతికి మంచి శాస్తి జరి గిందిలే!" అనేసింది కసిగా.

"సీ! అలాగనకాదినే!" అంది రెండో ఆమె.

"కాకపోతే ఏటమ్మా? ఆడీమధ్యన కన్నూ మిన్నూ కానకండా వుంటన్నాడా మరేవన్నానా? అరు తాగితే ఆడి పెళ్ళాన్ని తిట్టుకోమను! ఏం చేసోక్కమను! మన కెందుకు? మనందర్నీ ఎందుకు తిట్టాలా? ఆడికేటవుసరం? ఏం నోరు కావ్వొందా సచ్చినోడికి? ఈ దెబ్బతో ఆడి పొగరు తగ్గుదిలే!!"

చలపతి తన దుష్టత్వాన్ని వాడవాడంతా కళ్ళాపి చల్లుతున్నాడని. వాణ్ణి కాస్తేపు ఆడవాళ్ళు ఆడిపోసుకున్నారు. మగవాళ్ళు పైకి ఏమీ అనకపోయినా. పళ్ళు కొరుక్కు న్నారు. ఓ ముసలమ్మ కలిగించుకుని. "సెప్! వూరుకోండే! బిడ్డపోయి ఆళ్ళేడుస్తా వుంటే యిప్పుడీ మాటలేటి?" అని మంద లించింది గట్టిగా.

చలపతి ఇంటికి వెళ్ళి. సానుభూతి సంతాపం వ్యక్తం చేసి వస్తున్నారు వాడ లోని జనం. వాడివి చూసి కాదు, వాడి పెళ్ళాం సావిత్రిని చూసి.

సావిత్రి ఏడ్చీఏడ్చీ ముద్దయిపోయింది. రాత్రి తమదగ్గర పడుకున్న పిల్లవాడు తెల్ల వారి చూచేసరికి కన్పించలేదు అంటే ఎంత దుఃఖంగా వుంటుంది!! పాకలో ఏవస్తువా ముట్టుకోక పిల్లవాణ్ణి ఎత్తుకెళ్ళాడంటే వాడు ఖచ్చితంగా పిల్లలదొంగే అయివుంటాడు!! ఎక్కడికి ఎత్తుకుపోయేరో? ఎక్కడ ఎవ ళ్ళకి అమ్మేస్తున్నాడో? వాడినే ఘాతు కానికి బలిచేస్తున్నారో? వాడి భవిష్యత్తెలా వున్నాదో!!

"ఓలమ్మో! ఓర్నాయినో! నా కొడుకో నా కొడకా!! ఏకున్నావురా కొడకా! ఏమయి పోయేవురా కొడకా!"

సావిత్రి దుఃఖానికంతం లేదు. అది ఆకాశం అంతయింది. మబ్బుతో కూడి వురు ములిన్నీ. పిడుగులిన్నీ కురిపిస్తోంది. హోరున వర్షిస్తోంది. ఎండతో చేరి అగ్గిపిడుగుల్ని రాలుస్తోంది. భగభగా మండుతోంది. అంతలో చలిచలిగా మారి వణవణా వణుకు తోంది. అది సముద్రం అవుతోంది. సాగర ఘోష పెడుతోంది. భూదేవితల్లి అయింది.

కొండంత శోకాన్ని కడుపులో అణచుకుం టోంది నేలన పడి. నోట్లో పిరచెంగు కుక్కు కుని. నిస్త్రాణగా వుండిపోయింది సావిత్రి.

దాన్ని చూడలేకపోతున్నాడు చలపతి. దానెన్నెలా ఓదార్చాలో వాడికి తెలియడం లేదు. తను తాగినప్పుడు దాన్ని తిట్టడం

సృష్టి

ప్రణయ సంగమంలో
చెలియ నుదుట
ఉదయించిన
స్వేద బిందువు
సృష్టి మూలానికి
స్వాతి చినుకు!
సంధ్యా సమయంలో
కష్టజీవి కండల్లో
పుట్టిన చెమట బిందువు
సృష్టికి ప్రతి సృష్టిని
చేయగల "శక్తి"కి ప్రతీక!!

—పోరంకి హేమప్రభాకర్



# నిర్ణయం




—శివల జగన్నాథరావు

తెలుసు. తన్మయం తెలుసు. మనసు పుడితే దగ్గరవడం తెలుసు. కాని.... బిడ్డ పోతే, ఆ తల్లి నెలా సముదాయించాలో తెలియకండా వుంది? ఏం చెయ్యడం!?

ఆ రోజు మహా యాతనగా గడిచింది! మర్నాడు వేదనగా గడిచింది. మూడోనాడు దిగులు దిగులుగా, వులికులికిపాటుగా గడిచింది.

వాళ్ళతోపాటు ఆ వాడంతా వులికిపడుతోంది ఏమో ఏ రాత్రివేళ, ఎవరొచ్చి, ఎవరి పిల్లణ్ణి ఎతుకుపోతాడో!?

ఆవాళ ఎవరో ఒక కబురు తీసుకు వచ్చారు!

ఊర్లో ఎవరో కుర్రవాడు చెరువులో శవంగా తేలాడు!! వార్త అందరినీ నిశ్చేష్టుల్ని చేసింది. భయభ్రాంతుల్ని చేసింది. గజగజా వొణికిపోయారు. అక్కడికి పరిగెత్తారు. వాళ్ళతో చలపతి వెళుతుంటే సావిత్రి తనూ వస్తానంది "వద్దే! నువ్వు చూళ్ళేవే" అన్నాడు చలపతి.

"నా కొడుకుని నేన్చూస్కోవొద్దా?" ఏడ్చింది.

"అదిగదే! అణ్ణలా సూసి నివ్వేటయి పోతావోననే."

సావిత్రి కూలబడిపోయింది. 'తను పిల్లాణ్ణి ఆ పరిస్థితిలో ఎట్లా చూడగలదు. వుహూ!!' గొల్లుమంటూ వుండిపోయింది. చలపతి వెళ్ళాడు. ఆత్రంగా వెళ్ళాడు. బెరుగ్గా బెంగగా వెళ్ళాడు. భయంతో, భీతితో వెళ్ళాడు. శోకంతో, వుద్వేగంతో వెళ్ళాడు. వెళుతుంటే చలపతి ఒంటిమీద రోమాలు నిక్కబొడుచుకున్నాయి. వొళ్ళు వొణికింది. గొంతెండిపోయింది. 'చెరువులో ఎలా పడ్డాడు? ఎవరు

తోపీసేరు? ఎత్తుకెళ్ళినవోడు ఎందుకట్టా చేసేడు? చంపేస్తే ఆడికొచ్చినదేటి?? అస లాణ్ణి ఏ వుద్దేశంతో తీసుకుపోయాడాడు???


అన్నీ ప్రశ్నలే. అన్నీ సందేహాలే! వాటితో చలపతి వుక్కిరిబిక్కిరవుతున్నాడు చెరువులో కుర్రాడు! శవం అయి తేలాడు!!

చలపతి చెవుల్లో బాంబులయి పేద్ద పెట్టున ప్రబద్దలవుతోంది ఆ వార్త! అతడిని నిలువునా చెమటతో తడిపి ముద్ద ముద్ద చేసేసింది. ఎప్పుడూ చలపతి ఇంత వుక్కిరిబిక్కిరవలేదిప్పటిదాకా. తనింట్లో. తనవాళ్ళద్దరూ కులాసాగా వుండడమే వాడికి తెలుసు. కొడుకుఆడు కోవడమూ.అల్లరిచేయడమూతెలుసు. భార్య వొండిపెటడం. సంసారం చెయ్యడమూ తెలుసు. వాళ్ళున్నారన్న దిలాసాతో తను తప్ప తాగడమూ తెలుసు. తెయ్యమని గెంతడమూ,నోరెత్తితే సావిత్రిని రెండు తన్నడమూ తెలుసు. అంతేగాని తన వాళ్ళు కనిపించలేదనే లోటుని. ఆ ఎడ బాటుని. ఆ దిగులునీ ఎలా ఎదుర్కోవాలో. ఎలా భరించాలో తన కిప్పటిదాకా తెలీదు! అందుకే చలపతి వుక్కిరి బిక్కిరయి పోతున్నాడు.

వెళ్తా వెళ్తా చలపతి సహజగుణంతో. "రేయ్! నా కొడుకెట్టా పడిపోయేడ్రా. చెరువులో? అంత పసివోడు? ఆడికి రెక్కలు మొలిచినాయా? ఎవురాణ్ణి చంపే పేరు?చెప్పండి! తోలు ఒలిసేస్తానా కొడక ల్లారా!! మీకు నామీద దొబ్బుతెగులుంటే నన్ను సంపండి! అంతేగానీ. నా పిల్లణ్ణి సంపుతార్రా?!"..... అంటూ రంకెలు వేశాడు.

# బార్టరు పద్ధతి

నేటి పరీక్షల్లో
పోలీసు జేబులు స్టూడెంట్లకి
"స్లిప్" బ్యాంకులు



స్టూడెంట్ల జేబులు పోలీసోళ్ళకు
"మనీ" బ్యాంకులు

—జె. యస్. ఏ. రామశర్మ

ఇరుగూ పొరుగూ ముఖాలు చూసు కున్నాయి.

"ఛీ! నీ నోరుపడా! ఎంతకూత వొస్తే అంతా కూస్తావు!! మావెందుకురా.నీ పిల్లణ్ణి సంపుతాం? నీలాగే మాక్కూ దుర్మార్గులం కావు! పాపం మాటలాడమాకు!!" అని తిట్టారు.

దోవంతా పోట్లాడుకున్నారు చలపతి. వాళ్ళూ. చలపతిలో వుద్రేకం. వుద్వేగం తారాస్థాయి నందుకుంది. వాళ్ళని తిడ్తూ. వొణుకుతూ. నిలువునా చలిస్తూ వెళ్ళి చెరువు దగ్గర చూస్తే. అక్కడ చెరువు ఒడ్డుకి అప్పటికప్పుడే ఆ కుర్రవాడి కళేబరాన్ని తెచ్చిపడేశారు. ఒళ్ళంతా నీటికి నాని నానీ. వుబ్బిపోయి వున్నది. దగ్గరగా పోయి చూశాడుచలపతి. ఆ కుర్రవాడికి సుమారుగా నాలుగయిదేళ్ళుంటాయి! వయసు తన కొడుకుది కాదు!? పోలికలు తన కొడుకువి కావు!!! అమ్మయ్య! ఒక్కసారి చలపతికి వెర్రి సంతోషంతో వళ్ళు జలదరించింది. ఆనందంతో కళ్ళు చెమర్చాయి. వాడలో వాళ్ళు అతడిని ఇంకోసారి తిట్టారు, తమని వాడుఇందాక అనుమానించాడన్నకోపంతో. చలపతి ఈసారి వాళ్ళ తిట్లని పట్టించుకో లేదు. తన కొడుకు చచ్చిపోలేదన్న సంతృప్తితో—ఎక్కడో బతికి ఉన్నాడన్న ఆనందంతో ఆ కబుర్ని సావిత్రికి చెపితే సంతోషంతో ఏడ్చింది సావిత్రి. "మర యితే ఏటయ్యేడు?" అడిగింది. ఆ ప్రశ్నకి జవాబేదీ??

ఏమయ్యాడు? ఏమయ్యాడు??

మరో రోజున. మరో జవాబు దొరికింది!!


"రేయ్! చలపతీ నానియ్యాళ చూసేన్రా! మన రిక్షావోళ్ళ జంక్షనున్నది సూడూ? ఎది? రామాటాకీసు కాడ? అక్కడో చిన్న కుర్రోణ్ణి. రోడ్డు పక్క గుడ్డమీద కూచో పెటి ఎవుడో అడుక్కుంటన్నాడ్రా? ఆ కుర్రోడికి కళ్ళు లేవురా! పాపం! మూతలు పడిపోయి వున్నాయిరా! బల వంతంగా గుడ్డోణ్ణి చేసేసినట్టున్నందిరా! ఆణ్ణి జనానికి సూపించీ కళ్ళులేనోడనీ. కని కారం సూపించమనీ అడుక్కుంటూ. డబ్బు లేస్తన్నార్రా!! ఆ కుర్రోడచ్చం మీ యబ్బాయిలాగే వున్నట్టుంది! నా కలాగే అనుమానంగున్నాదిరా!"

—అని ఆ మనిషి చెప్పడం ఏమిటి? చల పతి ఆ కబురు సావిత్రికి చేరవెయ్యకుండానే పరిగెత్తాడక్కడికి.ఏమో! సావిత్రి కదంతా చెబితే అది యింటా గుండె ఆగి. సచ్చి వూరుకుంటదేమో!!

చలపతి వడివడిగా వెళుతున్నాడేగాని. అతడి కాళ్ళు తడబడిపోతున్నయ్.నీరసంతో భయంతో కాళు చచ్చుబడిపోయినట్టయిందత డికి. 'ఎంత ఘోరం! అంత పసివాణ్ణి బల వంతంగా గుడ్డోణ్ణి చేసేసేరా!! ఆణ్ణి సూపించీ అడుక్కు తింటన్నారా? ఎంత అన్యాయం!! దేవదేవా! ఆడు నా కొడుకు అయితే నానింక బతకలేను! ఆణ్ణలా సూళ్ళేను నావల్లకాదు!'దడదడలాడుతోన్న గుండెతో. దబదబా వణుకుతోన్న కాళ్ళతో ఆ చోటికి చేరుకున్నాడు చలపతి వెంట తీసుకువచ్చినవాడు."అదిగోరా!అదే!అదే!" అని చెప్పాడు.

చలపతి దగ్గరకి వెళ్ళి చూశాడు. ఆ కుర్రవాడు తన కొడుకులాగే వున్నాడు! అదే రంగు! అంతే వయసు! అంతే ఎత్తు. ముఖం పరకాయించి చూశాడు చలపతి

కాదు కాదు! వాడు కాదు! తన



కొడుకు కాదు ఆ కుర్రోడు!!! ఎంత మాత్రవూ తన కొడుకు కాదు. అమ్మయ్యా! తన కొడుక్కాదు! దేవ దేవా తన కొడుక్కాదు! పరమేశ్వరా తన పిల్లాడు మాత్రం కాదు!....

చలపతి గుండె కుదుటపడింది. ఒళ్ళు. ఒణకడం తగ్గింది. కాళ్ళు తడబడ్డం లేదిప్పుడు. ఎన్ని వందలసార్లు అమ్మయ్యా అనుకున్నాడో లెక్కలేదు!!

చలపతి నిర్భయంగా. కుదురుగా యింటి కెళ్ళాడు. అంత నిబ్బరంలోనూ, ఓ మూల 'అయితే కొడుకేమయ్యేడు?' అన్న సందేహం కుమ్మరిపురుగులా తొలుస్తూనే వుంది.

ఒక వయిపు ఏదో తృప్తి మరో వయిపు ఏదో అనుమానం—అపశృతి పలుకుతోనే వుంది మనసు.

ఇది జరిగిన మరునాడే. వాడలో మరో దుమారం రేగింది. నలుగురు ఓ నడివయసు మనిషిని పట్టుకుని తీసుకువచ్చారు చలపతి దగ్గరకి. అనుమానం మీద అతణ్ణి పట్టుకున్నారు వాళ్ళు.

"ఎవడీడు?" అడిగాడు చలపతి.

"పిల్లల దొంగ! మా కళ్ళారా చూశాం! నాను నా రిక్షా ఎక్కినాయన్ని అయ నింటికాడ దింపుతావుంటే. ఆ వీధిలో. ఈడేమో ఒకింటిముందు తచ్చాడతన్నాడు! నాకు అనుమానం వొచ్చి. ఆ జంక్షనులో వున్నోళ్ళు మనోళ్ళని పిల్చుకువొచ్చేను! ఆ సరికీడు ఓ నాలుగేళ్ళబ్బాయిని దగ్గిరికి పిల్చి ఏదో సెప్తావున్నాడు— ఆ పక్కకి లాకెళ్ళి! మేం అయింతా సుట్టుముట్టి. పట్టుకు లాక్కువచ్చేం!! ఎంతడిగినా చెప్పడం లేదు!"

"మీ మాటలు నేనమ్మన్రా!" అన్నాడు చలపతి.

వాళ్ళంతా ఆశ్చర్యపోయారు.

"అవున్రా! ఇంతకుముందూ ఇట్టాగే ఏవో చెప్పేరు! మీ మాటలు నమ్మకుపీ సూస్తే. ఏటీకాదు! మీరు చెప్పిందోటీ! జరిగిందోటీ!!"


"దానికీ. దీనికీ సావత్తెం యేటి? ఆదు నీ పిల్లడు కాకపోతే మావేం సేస్తాం? ఈడు మాత్రం పిల్లల దొంగే!!!"

"ఏటి రుజువు?"

ఒళ్ళు మండిపోయింది వాళ్ళకి చలపతి మీద.

"ఒరే మీరంతా నన్ను ఎదవని సేస్తన్నార్రా!! నా అనువు చూసి. నన్ను ఆడిస్తున్నారు!?" తిట్టాడు చలపతి.

వాళ్ళు రెచ్చిపోయారు.




"ఛీ! ఛీ! నిన్నసలు రానివరానా అంటే పావం!! నీకు సాయం చేయడం మాది బుద్ది తక్కువ! రండ్రా! పోదాం! ఏదో. పసి పిల్లడి మీద జాలిగాదీ. నీ పెళ్ళం ఏడుపు చూసి గానీ నీమీద అభిమానంతో మేం నీకు సాయపడదామనుకోడంలేదు."

మాటా మాటా పెరిగిపోయింది. చలపతి రెచ్చిపోయాడు. కడుపులో శోకం. ఉక్రోషం; స్వభావం తాలూకు అహంకారం. వాళ్ళ మీంచి వాడి ఆగ్రహం ఆ తీసుకువచ్చిన మనిషిమీదికి తిరిగింది. వాడిని పట్టుకున్నాడు. ఎడా పెడా తన్నేడు. ఒళ్ళు తెలీకుండా తన్నేడు.

అతగాడు లబోదిబో మన్నాడు. దెబ్బల్తో ఒళ్ళు హూనమయింది. నెత్తురు చారికలు కట్టింది. వచ్చే ప్రాణం. పోయే ప్రాణంగా వుందతడి స్థితి.

ఆ సమయంలో అక్కడికి గబ గబా వచ్చాడు వక వ్యక్తి. ఎత్తుగా వున్నాడు. ఎండిన మానులా వున్నాడు. జుత్తు తెల్లబడి వుంది. కళ్ళు లోతుకుపోయి, శూన్యంలోకి చూస్తున్నట్టున్నాయి. అతను వచ్చినంత వేగంగానూ, "ఆగు!" అని అరిచాడు.

చలపతి తుళ్ళిపడి చూశాడతన్ని.

# నిట్టూర్పు

లాఠీలు
వేణువులుగా మారినట్టు
ఠాణాలో
అఠాణా మ్రోగినట్లు
ప్చ్! అంతా కల!!

—తాతిరాజు వేణుగోపాల్

కిందా మీద చూశాడు. "నువ్వెందుకు వచ్చావు? నీకెందుకు మా వూసు?" అన్నాడు కోపంతో.

"ఆణ్ణి చంపేకు!"

"ఏం? సూళ్ళేక పోతన్నావా? జాలిపడి పోతన్నావా?" వెటకారంగా అన్నాడు చలపతి.

"నేరం చెయ్యకుండా. ఆడు నీ చేతుల్లో చచ్చిపోవడం కానా అన్యాయం!! నువ్వు బొత్తిగా మంచీ చెడ్డా చూడకుండా నీకేటి తోస్తే అది చేస్తున్నావు! మొదట్నించీ నీకదే పాడు బుద్ధి! ఆణ్ణి ఒదిలెయ్యి!"

చలపతికి వ్యతిరేకంగా, ఆ వచ్చినతడికి వత్తాసుగా ఆ వాడలోని వాళ్ళు వచ్చేరక్కడికి. వాళ్ళంతా ఇందాక చలపతితో పోట్లాడి వెనక్కి మళ్ళినవాళ్ళే.

"ఒదిలెయ్యి చలపతీ! ఆణ్ణి చంపకు! నీకు బుర్ర పాడయింది!! చెడ్డతనంతోనే నువ్వు మీ నాన్నని ఇంటినించి తగిలేసేవు!! నువ్వు చెడ్డతనంతో వాడలో వాళ్ళందర్నీ చెడ్డ చేసుకుంటున్నావని మీ నాన్న అన్నాడని. పోపొమ్మన్నావు! ఆయన నీకు మంచి చెప్పడం నీకు యికటించింది!..." అన్నాడు వాళ్ళలో ఒకడు.

"ఇదిగోనయ్యా! ఇలాగే ఆరోజూ నేను చెప్పేనయ్యా! ఈడు పీకదాకా తాగేసి. రిక్షా దాబుల్ని పీకనులిపీబోతావుంటే. నాక్కోపం వొచ్చి ఒక్కటిచ్చేసి విడిపించేనని. ఈడు నన్ను బూతులిట్టీ. యింట్లోంచి పొమ్మన్నాడు! సరే! నాకుమాత్రం పౌరుషం లేదేటి? బతకలేనా? ఎక్కడో కూలీ నాలీ చేసుక్కు బతుకుతున్నాను! ఇదిగో! ఇయ్యాల మళ్ళా వొచ్చేనిక్కడికి! ఎందుకొచ్చేను? ఈడు ఈడ్ని చంపేసం తెల్చి వొచ్చేను! మీరేనా సెప్పండి! ఆడు దొంగ కాదు!"

చలపతితో పాటు వాళ్ళూ విస్మయంతో చూశారతడ్ని.


"ఇదిగో! ఈడు దొంగ కాదు! మళ్ళా

## నాటక రంగం

ఆధునిక తెలుగు నాటక రంగ పురోభివృద్ధికి అహరహమూ కృషిచేస్తున్న చాలా కొద్దిమందిలో అగ్రగణ్యుడు శ్రీ గరిమెళ్ళ రామ్మూర్తి. ఏ పని చేపట్టినా విడవకుండా పూర్తి విజయాన్ని, గమ్యాన్ని చేరే వరకూ విశ్రమించని పట్టుదల, కృషి శ్రీ రామ్మూర్తికి భూషణాలు.

1936లో మాతామహుల ఇంట విజయనగరంలో జన్మించిన శ్రీ రామ్మూర్తి ప్రాథమిక విద్య అక్కడే పూర్తి చేసి ఆ తర్వాత స్వగ్రామం శ్రీకాకుళం చేరుకున్నారు. హైస్కూల్, కాలేజీ చదువులు కొనసాగిస్తూనే నాటక రంగంలోకి అడుగు పెట్టారు. పదేళ్ళ వయస్సులో శ్రీ చిలకమర్తి వారి "బధిర చతుష్టయం"లో వేషం వేశారు. బి.ఎ. చదువుతూ 'రాబాబు'లో వేషం వేసి, శభాష్ అనిపించుకున్నారు. శ్రీ రావి కొండలరావు స్థాపించిన యంగ్ మెన్స్ డ్రమెటిక్ ఎసోసియేషన్‌లో సభ్యుడై, శ్రీ కొండలరావుని గురువుగా ఎంచుకుని, 'పరిష్కారం (అదే తర్వాత "స్వయంవరం" అయింది) సుడిగాలి కుక్కపిల్ల దొరికింది-'నాటికల్లో వేషధారణ చేశారు. 1957 లో విజయనగరం, రాఘవ నాటకోత్సవాల్లో 'కుక్కపిల్ల దొరికింది'లో వేషానికి ఉత్తమ నటుడిగా బహుమతి అందుకున్నారు. అంతకుముందే శ్రీ జె. వి. సోమయాజులుతో పరిచయం కలగటంలో నటరాజ కళాసమితిలో చేరి 'కప్పలు, ఈ ఇల్లు అమ్మబడును' మొదలైన ప్రదర్శనల్లో పాల్గొన్నారు.

1957లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరి, శ్రీ కె. వి. గోపాలస్వామికి ఆప్తుడై నాడు అక్కడే క్రమశిక్షణ, కాలనియమం నేర్చుకుని వాటిని ఈనాటికీ పాటిస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే అంతర్ కళాశాల నాటకోత్సవాలో పాల్గొని 'నటన'లో ప్లీడరు రంగనాథం వేషానికి ఆనాటి విశ్వవిద్యాలయఉపాధ్యక్షులు శ్రీ వి.యస్.కృష్ణచే ఉత్తమ నటనకు బహుమతిఅందుకున్నారు. ఢిల్లీలో జరిగిన నాలుగు అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాల్లో 'ఢాకిని' నాటికలో భేతాళభటుగా నటించి ప్రశంసలందుకున్నారు. ఇంకా 'పరివర్తన, హిరణ్య



# శ్రీ గరిమెళ్ళ రామ్మూర్తి

కశిపుడు' మొదలైన నాటకాల్లో పాల్గొన్నారు.

1960లో హైదరాబాద్ చేరి, ఏ.జి. ఆఫీసులో ఉద్యోగిగా చేరారు. విద్యానగర్ కల్చరల్ ఎసోసియేషన్‌లో చేరి 'ఇదేమిటి, అరణి, పుణ్యస్థలి, మరో మొహంజదారో, నిజం, డామిట్ కథ అడ్డంతిరిగింది' మొదలైన నాటకాల్లో వేషధారణ చేసి ఆ సంస్థ అగ్రనటుల్లో ఒకరుగా పేరు పొందారు. ముఖ్యంగా, 'మరో మొహంజదారో'లోని 'బిషెలు' పాత్ర ఆయనకు ఎనలేని పేరు తెచ్చింది.

నాటక ప్రదర్శనల్లో అలక్ష్యం, ముఠా తత్వాలు, నాటకపరిషత్ నిర్వహణల్లో తన వాడు పరాయివాడు అన్న సంకుచితత్వం పెరగటంతో శ్రీ గరిమెళ్ళ రామ్మూర్తి నాటక రంగం నుంచి పూర్తిగా నిష్క్రమించి, జీవితాన్ని నాటకోద్యమ నిర్మాణానికి అంకితం చేశారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీలో 1975 నుంచి కార్యవర్గ సభ్యుడుగా పని చేశారు. ఆంధ్ర ప్రదేశ్ నృత్య ఎకాడమీ, నాటకఎకాడమీలో సభ్యులు. అఖిల భారత బాలల ఉత్సవాలకు కన్వీనర్‌గా, అఖిల భారత ఉగాది ఉత్సవాల సంఘానికి కార్యదర్శిగా, హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు, రంగస్థల కార్యదర్శిగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సాంస్కృతిక సమాఖ్యకు కన్వీనరుగా శ్రీ రామ్మూర్తి అనేక గురుతరమైన బాధ్యతలు నిర్వహించారు. ఇంకా నిర్వహిస్తున్నారు.

హైదరాబాదు ఫెడరేషన్ ఆఫ్ థియేటర్ ఎసోసియేషన్స్ అధ్యక్షులుగా, ఔత్సాహిక కళాకారులకు హక్కులు, సదుపాయాల కొరకు కృషిచేసి ఎన్నో విజయాలు సాధించిన రామ్మూర్తి సౌమ్యుడు, స్నేహశీలి.

ఆంధ్ర నాటక కళాపరిషత్, పంతం పద్మనాభ నాటక కళాపరిషత్‌లలో కార్యవర్గ సభ్యుడు, నవోదయ ఆర్ట్స్ ఎకాడమీ, హైదరాబాదుకు అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గాన సభ, హైదరాబాదుకు సంయుక్త కార్యదర్శి అయిన శ్రీ గరిమెళ్ళ రామ్మూర్తి, ఎన్నో సంస్థలకు అండదండలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు.

శ్రీ గరిమెళ్ళ రామ్మూర్తి వ్యక్తి అనటంకన్నా ఒక ఉద్యమం అనటం సహజోక్తి.

—తాడరి రామారావు

---

చెబుతున్నా...! చలపతి కొడుకు ఏటీ అయిపోలేదు! ఒక్కమాట!"

"ఎక్కడున్నాడు?" దాదాపుగా వాళ్ళంతా ఏక కంఠంతో అడిగారు. అందర్లో ఒకే ఆత్రం.

"చెప్తాను! ఇదిగో! ఈ చలపతి ఎంత చెడ్డతనంతో ఒళ్ళు తెలీకుండా ఎదవపన్లు చేస్తున్నాడో.... రేపు ఈడి కొడుకు అంతే చెడ్డవోడయి తీర్తాడు!! అది పచ్చినిజం!! నా నిదానం, తాపీ, కుదురూ, అలోచనా ఈడికి రాలేదు! నా మంచి ఈడికి రాకపోయినా, ఈడి చెడ్డ ఈడి కొడుక్కి తప్పకుండా వస్తాది! అదే నా బయం!! చెడ్డకి బలం ఎక్కువ! చెడ్డకున్న జోరూ, వూపూ యింతా అంతా కాదు!! చలపతి కొడుక్కి మంచి చెయ్యడానికీ అడి బాగుకోసం, ఆడు బతికినంతకాలం అందర్తో, తన వోళ్ళతో మంచిగా వుండాలంటే .... ఆడిక్కడ వుండాలంటారా? దూరంగా వుండాలంటారా?? మీరే సెప్పండర్రా!!

"దూరంగానే వుండాలి! అది నా ఆలోచన! నా అభిప్రాయం! ఆడు అళ్ళనాన్నలా పీకెదాకా తాగుతూ, కయ్యాలాడూ, తగూలు తంటాలు తెస్తూ, అందర్తో యిరోదం పడ్తూ దుర్మార్గపు ఎదవబతుకు బతకడం నాకిష్టం లేదు! అందుకే.... ఆడు తప్పుడుదోవన పడకుండా, నేను తప్పుడు దోవన ఆడికోసం ఎళ్ళాను! రాత్రేళ, దొంగతనంగా ఎత్తుకుపోవడం తప్పా, మరో దారి లేదు !....

"చెప్పండి! మీరేం చెయ్యమంటే అది చేస్తాను!! ఆ కుర్రోణ్ణి ఆడి నాన్నకీ, చెడ్డకీ అప్పచెప్పమంటారా? ఆడి తాతకీ, మంచికీ వుంచమంటారా?...."

చలపతి....ఆ సరికి నవనాడులూ కృంగిపోయిన చలపతి నిర్ణయం, వాళ్ళ నిర్ణయం కోసం ఎదురుచూస్తోంది.